
https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం/డిసెంబర్/29/2022
https://vijayamdaily.com



# భద్రాద్రి గడ్డపై.. అడుగిడిన రాష్ట్రపతి



## ఏకలవ్య ఆదర్శ పాఠశాల ప్రారంభం

- ఘనంగా స్వాగతం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,
- రాష్ట్ర మంత్రులు పువ్వాడ, సత్యవతి రాథోడ్
- రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్రపతి
- సమ్మక్క ,సారలమ్మ గిరిజన పూజారుల సమ్మేళనాన్ని ప్రారంభించిన రాష్ట్రపతి



(ఖమ్మం,భద్రాద్రికొత్తగూడెం విజయంన్యూస్)

భద్రాచలం పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ గిరిజన పూజారుల సమ్మేళనంలో రాష్ట్రపతి తో పాటు కేంద్ర సహాయ హెూమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ అనుదీఫ్ పాల్గొన్నారు. అనంతరం ఏకలవ్య ఆదర్శ పాఠశాలలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దక్షిణ భారత అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి సన్నిధికి విచ్చేసిన, మిగతా 2లో..



మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, కలెక్టర్, ఎస్పీలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఖమ్మం నగరం అనతికాలంలోనే అభివృద్ధి చెందింది

-మరింతగా అభివృద్ధి జరుగుతుంది
-కార్పోరేటర్లందరు కలిసి పనిచేయండి
-ఖమ్మం నగర కార్పోరేషన్ సమావేశంలో స్పష్టం చేసిన నామా
-నగరాభివద్దే ఏకైక లక్ష్యం: మేయర్
-పరిశుభ్రత ప్రధాన లక్ష్యం : కమీషనర్

9లో..



(ఖమ్మంకార్పోరేషన్ -విజయంన్యూస్)

అనతి కాలంలోనే ఖమ్మం నగరం చాలా అభివద్ది చెందిందని ఖమ్మంఎంపీ, పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత నామా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశము బుధవారం నగర మేయర్ అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ కౌన్సిల్ హాల్ నందు నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శసురభితో కలిసి

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే.. ప్రజలకు మేలు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



9లో..

# భద్రాద్రి గడ్డపై అడుగిడిన రాష్ట్రపతి







**(మొదటిపేజీ తరువాయి)**

ప్రజాస్వామ్య భారత ప్రథమ పౌరులు, గిరిజన బిడ్డ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి హృదయపూర్వకంగా స్వాగతం తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముతో కలిసి ఈ వేదికను పంచుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రం ఎర్పడిన అనతికాలంలోనే విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, రవాణా పరిపాలన వికేంద్రికరణ వంటి అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చేసి అభివృద్ధి పథంలో వేగంగా దూసుకు పోతున్న తెలంగాణ రాష్ట్రం, గిరిజన సంక్షేమానికి, మహిళ, శిశు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టి అమలు చేస్తుందని అన్నారు. మారుమూల గిరిజన జిల్లాలైన నా సొంత జిల్లా మహబూబాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలో ఈఏకలవ్య మోడల్ స్కూల్స్ తో పాటు, రాష్ట్రంలోని మొత్తం 23 ఎకలవ్య గురుకుల పాఠశాలల ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన ఆదివాసీ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ, నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించడం జరుగుతున్నది.రాష్ట్రంలో 183 గిరిజన గురుకులాలను 22 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలొ ప్రత్యేకించి బాలికల కోసం 33 పాఠశాలలు, కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నర్సంపేట అశోక్ నగర్ లో సైనిక్ స్కూల్ ఎర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు సైనిక శిక్షణ ఇప్పించి ప్రతిభా పాటవాలుగల సైనిక అధికారులను తయారు చేస్తున్నాము. సిరిసిల్లలో ప్రత్యేకంగా ఎర్పాటు చేసిన ఫైన్ ఆర్ట్స్ గురుకుల కళాశాలలో వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్నారు. అంతే కాకుండా స్టడీ సెంటర్ లను స్థాపించి, గిరిజన విద్యార్థులకు ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీపరిక్షలకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నాము. ఇప్పటి వరకు సుమారు 1200 మంది గిరిజన విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఉన్న పలు ప్రతిష్టాత్మక కళాశాలల్లో వైద్య, ఇంజనీరింగ్ విద్యలో ప్రవేశాలు పొందారని అన్నారు. విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి గాను పేద విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్ పేరిట అందజేస్తున్నామని అన్నారు. గిరిజన విద్యతో పాటు వారి సంస్కృతి సంప్రదాయాలు ఆచారవ్యవహారాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి పండగలైన "సంత్ సేవాలాల్ జయంతిని" "కుమ్రం బీమ్ జయంతి"లకు నిధులు విడుదల చేస్తూ అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆచార సంప్రదాయాల ప్రకారం "నాగోబా జాతర", మేడారం సమ్మక్క %--% సారలమ్మ జాతరలకు నిధులు కేటాయించి ఘనంగా జరుపుతున్నాం. మేడారం జాతర ఎర్పట్లకు వసతులు, సౌకర్యాల కోసం ఇప్పటి వరకు 400 కోట్ల నిధులను వెచ్చించి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి జాతరను బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర రాజధాని నగరం నడిబొడ్డున



అత్యంత ఖరీదైన బంజారాహిల్స్ ప్రాంతంలో ఒక్కొక్కటి 25 కోట్ల రూపాయల ఖర్చుతో వారి ఆత్మ గౌరవ ప్రతీకలుగా " సేవాలాల్ బంజారా భవన్, కుమ్రం బీమ్ ఆదివాసీ భవన్" ల పేరిట భవనాలను నిర్మించి వారిని గౌరవించుకుంటున్నామని తెలిపారు.

ॱॱ గిరిజన ఆదివాసీలకు స్వయంపాలన – కల సాకారం :

"మా గూడెంలో మా రాజ్యం – మా తండాలో మా పాలన" కావాలని దశాబ్దాలుగా ఉద్యమించిన గిరిజన ఆదివాసీ బిడ్డల కలను స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు సాకారంచేశారు. 3,146 ఆవాసాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో గిరిజన ఆదివాసీలే పాలకులై స్వయం పాలన సాగిస్తున్నారు. గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి పాలన చేరువ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటి అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుంది. దాంతో పారిశుధ్యం మెరుగు పడడంతోపాటు వసతులు సమకూరాయి. ఇప్పుడు గ్రామపంచాయితీలుగా మారిన అన్ని గిరిజన ఆవాసాలలో పంచాయతీ భవనాల నిర్మాణాలు ప్రారంభించడానికి , ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరిగింది.నూతన గ్రామపంచాయితీలకు పల్లేప్రగతికి కేటాయిస్తున్ననిధుల ద్వారా పారిశ్యుద్ధం మేరుగు పడి పచ్చధనం పెరగడంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో శిశువుల, మహిళల ఆరోగ్య సంరక్షణకు, వారి సంక్షేమానికి, భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ఇందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజన చిన్నారులు, గర్భిణుల సంరక్షణ కోసం గిరిపోషణ పథకం ద్వారా అదనపు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాము.

మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రతి దశలోను తల్లి, బిడ్డల ఆరోగ్య పరిక్షరణకు అవసరమైన వైద్య సేవలు కల్పించడంతో పాటు, పోషక ఆహారలోపాన్ని నివారించేందుకు "కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ పథకం" ద్వారా అధనపు పౌష్టిక ఆహారం అందించడం, ప్రసవానంతరం పుట్టిన బిడ్డ సంరక్షణకు అవసరమైన సామాగ్రిని "కేసీఆర్ కిట్" ద్వారా అందించడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ప్రసూతి జరిపించి, నగదు ప్రోత్సహకంగా తల్లికి 13వేలు అందించడంతోపాటు "ఆరోగ్య లక్ష్మి" పథకం కింద అంగన్ వాడీల ద్వారా చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పాలు, గుడ్లతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి పటిష్టమైన సంక్షేమ చర్యలతో మహిళ, శిశు సంక్షేమాన్ని అద్భుతంగా అమలు చేయడంతో రాష్టంలో మాతా శిశు మరణాలను గణనీయంగా తగ్గించగలిగాము. బాలికల విద్యకోసం ప్రత్యేక గురుకులాలు ఎర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ అమలు చేయడం, పేద యువతుల వివాహ భాధ్యత తల్లి దండ్రులకు భారం కాకుండా "కళ్యాణ లక్ష్మీ పథకం" కింద లక్షా నూట పదహారు రూపాయ ఆర్థిక సహాయన్ని ప్రభుత్వం ద్వారా అందించడం వలన బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయగలిగాము.

వీటితో పాటు మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ, "షీ టీమ్స్" పేరిట ప్రత్యేక పోలిస్ విభాగం ద్వారా వారికి ఇంట, బయట, పని ప్రదేశాలలో రక్షణ కల్పిస్తున్నాము.రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ రంగంలోనే అవసరమైన వైద్య సౌకర్యం కల్పించేందుకు పీ.హెచ్.సీ స్థాయి నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులతో పాటు, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులను నెలకొల్పి, నిపుణులైన వైద్యులు, మందులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవాలనే సదుద్దేశంతో గౌ.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలను నెలకొల్పాలని సంకల్పించింది. ఆ దిశగా ఇప్పటికే 12 మేడికల్ కాలేజిలను ప్రారంభించుకున్నాము. తద్వారా సుదూర ఏజెన్సీ ప్రాంతాలకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. షెడ్యూల్ తెగల యువతీ,యువకులను పారిశ్రామిక వెత్తలుగా తీర్చిదిద్దాడాని, వారిని ప్రోత్సహించడానికి భారీ మొత్తంలో సబ్సిడి ఇస్తూ" సిఎం ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ %ఒ% ఇన్నోవేషన్ స్కీమ్" అమలు చేయడం జరుగుతుంది. ఈ పథకం వల్ల ప్రతి ఏడాది వందల మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారు. వారు తమ తమ సంస్థల్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి గిరిజన ఆవాసానికి బీ.టీ రోడ్డు సౌకర్యం ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి లక్ష్యానికి అనుగుణంగా మారుమూల తండాలకు బీటీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 12 వేల 475 గిరిజన ఆవాసాలకు బి.టీ రోడ్ల సౌకర్యం కల్పించడానికి 1000 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. 75 ఏళ్ల స్వాతంత్రంలో కనీస విద్యుత్ సౌకర్యం లేని గిరిజన ప్రాంతాలకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రత్యేక చొరవతో, అన్ని గిరిజన అవాసాలకు 350 కోట్లతో 3 ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది. విద్యుత్ వైర్ల ద్వారా అందించలేని ప్రాంతాల్లో సోలార్ పవర్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నాము. గిరివికాస పథకం క్రింద గిరిజన రైతులకు ఉచితంగా బోరుబావిని త్రవ్వించి, విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా బీడు భూములు వ్యవసాయ భూములుగా మారి గిరిజన రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. దీనికి అధనంగా రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి 10వేలు చొప్పున ప్రతి గిరిజన రైతుకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందజేస్తున్నది. తెలంగాణలో ఎస్టీ రిజర్వేషన్లు 6% నుంచి 10% పెంపుతో గిరిజనులకు విద్య, ఉద్యోగ, ఉపాది రంగాల్లో అవకాశాలు పెరిగాయి. దింతో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. దీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారానికై గౌ.ముఖ్యమంత్రి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ 140 జారీ చేయడం జరిగింది. అటవీ హక్కుల చట్టం– 2005 నిబంధనల ప్రకారం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతరులకు త్వరలోనే పోడుపట్టాలని అందించబోతున్నాం.గిరిజన ఆదివాసి, ముద్దు బిడ్డ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశానికి రాష్ట్ర పతిగా ఎన్నిక కాబడే అవకాశం వచ్చిందంటే అది భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, భారత రాజ్యంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ గారి వల్లే సిద్ధించింది. మారుమూల ప్రాంతంలో సీతారామచంద్రస్వామిని ఆశీస్సుల కోసం వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మీ వద్దకు ఏ విధమైన ప్రతిపాదన వచ్చిన దానిని మనస్ఫూర్తిగా అమలు చేయాలని ఒక గిరిజన బిడ్డగా కోరుతున్నాను.





## తీవ్ర గాయాలు పాలైన జర్నలిస్టుకు టి యు డబ్ల్యూ జె ఆర్థిక సహాయం



**ఖమ్మం డిసెంబర్ 28(విజయంన్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన రఘునాధపాలెం మండల వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లు కు టియుడబ్ల్యూ జె (టిజెఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తో కూడిన జర్నలిస్టుల బృందం ఆర్థిక సాయం అందించారు. గత మూడు రోజుల క్రితం ఖమ్మంలోని ఇందిరానగర్ సి ఎస్ ఐ చర్చి వద్ద గుర్తుతెలియని ద్విచక్ర వాహనం వెంకటేశ్వర్లు ప్రయాణిస్తున్న స్కూటీని వెనక నుండి బలంగా ఢీ కొట్టడంతో ఆయనకు తొంటి భాగం విరిగి తీవ్ర గాయాలు పాలయ్యాడు. జర్నలిస్టు పాశం వెంకటేశ్వర్లు నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తన యూనియన్ నాయకులతో కలిసి బాధితున్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ధైర్యంగా ఉండాలని , తమ సహాయ సహకారాలు అందిస్తామని వారు భరోసానిచ్చారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితుడు పాశం వెంకటేశ్వర్లను పరామర్శించిన వారిలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర రవి, జిల్లా ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, టి. ఎస్. చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, సహాయ కార్యదర్శి బిక్కి గోపి పాల్గొన్నారు.

## రాష్ట్రపతి వినతి పత్రం ఇవ్వాలని అనుమతి కోరితే అరెస్టు చేస్తారా...?

**- మా సాంస్కృతి సంప్రదాయాలను జిల్లా అధికారులు గౌరవించాలి...**
**- అరెస్టు చేసిన నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలి**
**- తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి...**



**మణుగూరు, డిసెంబర్ 28 (విజయం న్యూస్):** ఆదివాసీ బిడ్డల సమస్యలపై భారత రాష్ట్రపతికి విన్నవించాలని అనుమతి కోరితే పోలీసులు, అధికారులు అక్రమంగా ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను, తుడం దెబ్బ నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులను చేస్తారా..? అని,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆదివాసీ ఉద్యమ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఆదివాసి తెగల హక్కులను కాల రాస్తారా..?అని మండిపడ్డారు. భద్రాచలంలో 15వ భారత రాష్ట్ర పతి గా ఆదివాసీ ముద్దు బిడ్డ ద్రౌపది మూర్మ్ పర్యటన సందర్భంగా 5వ షెడ్యూల్ ప్రాంతమై భద్రాచలంలో వినతి పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతి కోరిన ఆదివాసీ ఉద్యమ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ను రక్షించాలని1/59,1/70, పేసా, RoFR, pot 9/77,జీవో నెంబర్ 3 తో పాటు 29 శాఖలను చట్టంగా చేయాలని , జనాభా నిష్పత్తి ప్రకారంగా ఆదివాసులకు సింగరేణి బిపిఎల్, కేటీపీఎస్, బి టి పి ఎస్ ఉద్యోగాలు చేపట్టాలని , ఆదివాసులకు జనాభా కాలం కావాలని తదితర డిమాండ్లతో సెంట్రల్ గవర్నమెంట్ చేసిన చట్టాలను తెలంగాణ ప్రభుత్వం తుంగలోకి తొక్కుతుందని ఆయన మండిపడ్డారు. కేవలం ఓటు బ్యాంకు కోసం రాజకీయం చేస్తున్నారని, ఆదివాసులు మనుగడ, సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రపతి దృష్టికి తీసుకు వెళ్లేందుకు సిద్ధమైన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర చర్యలు చేపట్టి ఐదవ షెడ్యూల్ భూభాగాన్ని రక్షించాలని, నాన్ ఏజెన్సీ గ్రామాలను ఏజెన్సీలో కలపాలని తదితర డిమాండ్స్ అమలు పరచాలన్నారు. రాష్ట్రపతికి ఆదివాసులు మెమోరండం ఇచ్చేందుకు సిద్ధమైతే తెలంగాణ ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు కెసిఆర్ మెప్పుకోసం లంబాడీలకు తొత్తులుగా వ్యవహరించి ఆదివాసీ ఉద్యమ నాయకుల గొంతు నొక్కాలని చూస్తుందని ఘాటుగా విమర్శించారు. తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల నుండి రజాకార్ల వలె ఇంటి నుండి ఆదివాసి నాయకులను తీసుకుపోయి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి నిర్బంధించీ ప్రజాస్వామ్యాన్ని అపహ్యాం చేశారని పేర్కొన్నారు. ఆదివాసులు సాగుచేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ని వెంటనే ప్రారంభించాలని,చట్టబద్ధత లేని లంబాడా లను ఎస్టి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి జిల్లాలో నాలుగురు గిరిజన ఎమ్మెల్యేలుగా , జిల్లా పరిషత్ చైర్మన్ గా గిరిజనులై ఉండి ఆదివాసుల పై ఇంత ధమనఖండ జరుగుతున్న .. సిగ్గు సిగ్గు గా వ్యవహరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వంతపాతం చిక్కు సేటు అన్నారు. రానున్న ఎన్నికలలో ఆదివాసి వ్యతిరేక శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాగా రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆదివాసి నాయకుల అరెస్టులను ఆదివాసి సంఘాల నాయకులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర,మణుగూరు మండల అధ్యక్షులు కొమరం సైదులు, పినపాక మండల అధ్యక్షులు అమరం శ్రీను,మణుగూరు టౌన్ అధ్యక్షులు పడిగా నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మడకం శ్రీను తీవ్రంగా ఖండించారు.

## నిరుపేద జర్నలిస్టుకు అండగా నిలిచిన టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్)

**- పేషెంట్ ను స్ట్రేచ్చర్ప్ పై ఐదు అంతస్థులకు చేర్చిన జర్నలిస్ట్ బృందం .**
**- రూ.10 వేలు ఆర్థిక సహాయం**



**(రఘునాథపాలెం-విజయంన్యూస్)** ఖమ్మంలోని వైరా రోడ్డు ఇందిరానగర్ సమీపంలోని సీఎస్ఐ చర్చ్ వద్ద విధుల నిమిత్తం రఘునాథపాలెం మండలం వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లు తన స్కూటీ పై వస్తుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహం వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది.తీవ్ర గాయాల పాలైన పాశం వెంకటేశ్వర్లు ను హుటాహుటిన ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు.విషయం తెలుసుకున్న టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్,143) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నగర కమిటీ ల బాద్యులు హాస్పిటల్ కు వెల్లి పరామర్శించి చికిత్సకు సంబంధించిన వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాశం వెంకటేశ్వర్లు కు తొంటి భాగంలో సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు లు మానవత్వ దృకృథంతో ఆలోచించి చికిత్స నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేలు ఇచ్చి ఔదార్యం చాటుకున్నారు. ఖమ్మం లోని శ్రీరక్ష హాస్పిటల్ లో పాశం వెంకటేశ్వర్లు కు సర్జరీ ముగిసింది.డాక్టర్లు వెంకటేశ్వర్లు ను ఇంటికి తీసుకెళ్లొచ్చని సూచించారు.45 రోజులు బెడ్ పై పడుకునే ఉండాలని డాక్టర్లు తెలిపారు.పేషెంట్ నుతీసుకెళ్లే సమయంలో పలు జాగ్రత్తలు కూడా రోగి బంధువులకు చెప్పారు.పేషెంట్ ను వీల్ చైర్ లో కూర్చో పెట్టకుండా,స్ట్రేచ్చర్ లో పడుకో పెట్టుకునే ఇంటికి తీసుకెళ్లాలి.ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించిన సర్జరీ ఫేలయ్యే అవకాశం ఉందని చెప్పారు.దింతో పాశం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో పడ్డారు.

భుజస్కంధాలపై మోసిన జర్నలిస్టులు... పాశం వెంకటేశ్వర్లు నివాసం ఉండేది బైపాస్ రోడ్డు లోని చందమామ అపార్ట్ మెంట్ లోని 5 వ అంతస్థు లో.పాశం వెంకటేశ్వర్లు,అతని కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.స్ట్రేచ్చర్ పైన 5 అంతస్థులు ఎలా తీసుకెళ్లాలని ఆందోళన చెందారు.లిఫ్ట్ లో తీసుకెల్దామంటే స్ట్రేచ్చర్ ఏమాత్రం సరిపోదు.అపార్ట్ మెంట్ మెట్లపై మోసుకెల్దామంటే నా అనే వాళ్ళు లేకుండా అయ్యిందేనని సందిగ్ధంలో పడి కుటుంబ సభ్యులకు కంటతడి ఒక్కటే మిగిలింది. అప్పుడు యూనియన్ జిల్లా అధ్యక్షులు,దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి యూనియన్ సభ్యులు తన కుటుంబ సభ్యులుగా భావించే నైజం కలిగిన మానవతావాది ఆకుతోట ఆదినారాయణ ముందడుగు వేసి,పాశం వెంకటేశ్వర్లు ను 5 వ అంతస్థులోకి చేర్చే బాధ్యతను తన భుజస్కందల పై వేసుకుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) నాయకులు ఉత్కంఠం శ్రీను,మీడియా సెల్ ఇంచార్జ్ పెరబోయిన తిరుపతిరావు, ఖమ్మం నగర టెంజూ అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కోశాధికారి కొరకొప్పుల రాంబాబు,జిల్లా నాయకులు బిక్కి గోపి,రామకృష్ణ,నాగేశ్వరరావు,ధనాలకోట రవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముడి సన్నిధిలో రాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు

**–హాజరైన మంత్రులు, ఎంపీలు**



**(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)** భద్రాచలం పర్యటన భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భద్రాద్రి రామాలయం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీచైర్మన్లు ఘనంగా స్వాగతం పాలికారు. అంతకంటే ముందుగా వారందరు భద్రాద్రి సీతారాముల వారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీలు రవిచంద్ర, మాలోతు కవిత, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తదితర ముఖ్యులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు పుష్పగుచ్చం ఇచ్చి రాష్ట్రపతికి స్వాగతం తెలిపారు. కాగా ప్రతి ఒక్కరిని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేరుపేరునా పరిచయం చేశారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న రాష్ట్రపతి

## – రామప్పను కొనియాడిన ద్రౌపది ముర్మూ
## – సమక్క,సారక్కలను దర్శించుకున్న రాష్ట్రపతి
## – ఘనస్వాగతం పలికిన మంత్రులు, అధికారులు
## – పూర్ణకుంబంతో స్వాగతం పలికిన పూజారులు
## – భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి–విజయంన్యూస్)**

దక్షణ అయోధ్యగా పిలవబడే భద్రాద్రి రామయ్యను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం దర్శించుకున్నారు. రాజమండ్రి నుంచి భద్రాచలంకు ప్రత్యేక హెలికాప్టర్లో వచ్చిన ఆమెకు బిపిల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఘన స్వాగతం పలికారు. భారత వాయుసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్ లో బూర్గంపాడు మండలం , సారపాక బీపీఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ఉదయం 10.53 నిమిషాలకు దిగిన రాష్ట్రపతి. అక్కడి నుండి బయలుదేరి 11.10 నిమిషాలకు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానానికి చేరుకుని రూ. 41.38 కోట్లతో చేపట్టనున్న పర్యాటక పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి 11.34 నిమిషాలకు బయలు దేరి 11.52 నిమిషాలకు వీరభద్ర ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. అక్కడ సమ్మక్క సారలమ్మ పూజారుల సమ్మేళనంలో పాల్గొన్న అనంతరం 12.45 నిమిషాలకు బయలు దేరి ఐటిసి విశ్రాంతి గృహానికి చేరుకున్నారు. ఐటిసి లో భోజన కార్యక్రమాన్ని పురస్కరించుకుని 1.47 నిమిషాలకు బయలుదేరి బిపిల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుని 2 గంటలకు బయలుదేరి ములుగు జిల్లా రామప్పకు బయలుదేరి వెళ్లి పోయారు. రాష్ట్రపతి వెంట వారి కుమార్తె ఇతిశ్రీ ముర్మ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రపతి హెూదాలో దేశ ప్రధమ పౌరురాలు ద్రౌపది ముర్మ భద్రాచలం రాక సందర్భంగా రాష్ట్ర, కేంద్ర బలగాలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్ లు రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. ఆమె వెంట రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందరరాజన్ ఉన్నారు. దేవాలయంలో వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతి రాక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీపీఎల్ క్రాస్ రోడ్ నుంచి భద్రాచలం వైపు వాహనాలను నిలిపివేశారు. భద్రాచలంలో వాహనాల దారిమళ్లింపు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా వినీత్, ఎఎస్పీ రోహిత్ రాజ్ ఇతర భద్రతా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.

# దళితబంధు పథక యూనిట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్







**ఖమ్మం(చింతకాని), డిసెంబర్ 28(విజయంన్యూస్)**

దళితబంధు పథక లబ్దితో నెలకొల్పిన యూనిట్ల నిర్వహణను చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పాతర్లపాడులో కిరాణం జనరల్ స్టోర్స్, ఎలక్ట్రికల్ షాపుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను లాభదాయకంగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి గురించి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల మంజూరుకు ముందు ఏం చేసేవారు, అప్పుడు ఆర్థిక స్థితి ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణ స్వయంగా చేసుకోవాలని, అప్పుడే లాభదాయకంగా ఉంటుందని అన్నారు. దగ్గక బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. యూనిట్ల పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డా?శ్రీహరి, ఎం.పి.ఓ రవింద్రప్రసాద్, ఏ.పి.ఎం తిరుమలరావు, ఎం.పి.టి.సి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు,

# త్వరలో ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన

## – స్పష్టం చేసిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్
## – త్వరలోనే కలెక్టరేట్ భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని మంత్రి వెల్లడి
## – సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

త్వరలో సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా పర్యటన ఉంటుందని, ఆయన జిల్లాలో పర్యటించి పలు అభివద్ది పథకాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మం శివారులో నూతనంగా నిర్మాణమవుతున్న సమక్రుత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్ పరిశీలించారు కలెక్టరేట్ సముదాయం లో కలియతిరిగి జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా మంత్రి అజయ్ పరిశీలించారు. ప్లాన్ ప్రకారం పనులు కొనసాగుతున్నాయా లేదా అని జిల్లా కలెక్టర్ ను ఇతర అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లోనూ నూతన కలెక్టరేట్ భవనాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. ఇందులో భాగంగా ఖమ్మంలో రూ.44 కోట్ల వ్యయంతో 1.69 లక్షల చదరపు అడుగులు విస్తీర్ణంలో పనులు జరుగుతున్నాయన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పనులు చాలా అలస్యమైనందున మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించుకోనున్నామన్నారు. అందుకని ఏ ఒక్క పని కూడా పెండింగ్ ఉండడానికి వీల్లేదని మంత్రి అజయ్ స్పష్టం చేశారు.

# సారధినగర్ రైల్వే బ్రిడ్జి పై దృష్టి పెట్టాలి

## ఖమ్మం కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్28 :**

ఖమ్మం నగర మున్సిపాలిటీ అభివృద్ధి లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, అందరం కలిసి మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఖమ్మం కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు. 8 ఏళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ఖమ్మం తో పాటు యావత్ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిని సాదించిందన్నారు. ఇదంతా కేసీఆర్ చలువవేనన్నారు.75 ఏళ్లలో జరగని అభివృద్ధిని నేడు కళ్లారా చూస్తున్నామని, ఇది ఒక చరిత్ర అన్నారు.ఎంపీ గా ఖమ్మం అభివృద్ధిలో తాను కీలకపాత్ర నిర్వహించినట్లు చెప్పారు. కేంద్రంపై వత్తిడి తెచ్చి ,పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. పదవులు, డబ్బు శాశ్వతం కాదు.. చివరికి మనం చేసిన పనులే ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు.ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటాయని, వాటిని సామరస్యంగా సమావేశాల ద్వారా పరిష్కరించుకోవాలని సభ్యులకు సూచించారు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధికి కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు.ఖమ్మం సారధినగర్ రైల్వే అండర్ బ్రిడ్జికి సంబందించి ఏర్పడిన కోర్ట్ కేసు సమస్యను సత్వర పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నామ మున్సిపల్ మేయర్ ను, కమిషనర్ ను కోరారు.ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ రైల్వే బ్రిడ్జి విషయం లో ప్రత్యేక దృష్టి పెట్టాలని నామ సూచించారు. ఈ సందర్భంగా నామను శాలువా తో సన్మానించి, ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో మేయర్ నీరజ, కమీషనర్ సురభి, పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఇది రైతు ప్రభుత్వం



## - సకాలంలో రైతులకు సహాయం అందించే ఏకైక ప్రభుత్వం మనదే
## - సీఎం కేసీఆర్ కు రైతులు అండగా ఉంటే మరిన్ని రైతు సంక్షేమ పథకాలు
## - రైతులకు చెక్కుల పంపిణి కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు
## - రైతుల రుణ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కందాళ,ఎంపీ నామా

(కూసుమంచి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరుకుంటుందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ఖమ్మం ఎంపీ, పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత నామా నాగేశ్వరరావు కొనియాడారు. రైతులకు పంట కంటే ముందుగానే సాగు కోసం సహాయం చేసే ప్రభుత్వం భారతదేశంలో ఉందా..? అని ప్రశ్నించారు. రైతులకు సహాయం అందించే ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్, తెలంగాన ప్రభుత్వమని, ఈ విషయాన్ని ప్రజలందరు, రైతులందరు గుర్తుంచుకోవాలని కోరారు. రైతులందరు సీఎం కేసీఆర్ కు అండగా ఉంటే రైతులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు వస్తాయని తెలిపారు. బుధవారంకూసుమంచి మండలం చేగోమ్మ గ్రామంలో రైతులకు చేగోమ్మ-ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రూ.1.45 కోటి విలువైన రుణ చెక్కులను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు రైతుబంధు చేయడమే కాకుండా, రైతులకు ఉచిత కరెంట్ ను సరఫరా చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. రైతులకు రైతుబీమా పథకాన్ని అమలు చేయడంతో ఎన్నో కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. కుటుంబ పెద్దగా సీఎం కేసీఆర్ రైతులకు భరోసానిస్తున్నారని అన్నారు. రైతులకు సబ్సీడితో పాటు రైతుల కోరిన సమయంలో అందరికి సరిపోయే ఎరువులను అందించారని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో పంట కంటే ముందుగానే డీసీసీబీ బ్యాంకుల ద్వారా, పీఏసీఎస్ సోసైటీల ద్వారా రుణాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నుంచి రైతు ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ చేశారని తెలిపారు. ఒక కుంట నుండి 5 ఎకరాల లోపు రేపటిలోగా జమ అవుతాయని తెలియజేశారు. రైతు సోదరులకు బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్త రామదాసు మోటర్లు కూడా ఆన్ చేస్తామని, రెండో పంట వరి సాగు, మొక్కజొన్న, మిర్చి,



చెరుకు, పంటలకు భక్త రామదాసు నీటిని సద్వినియోగం చేసుకోవలని రైతులని కోరారు. మనసున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని, దేశంలో ఎక్కడా లేని పథకాలు మన రాష్ట్రంలో రైతుబంధు,రైతు బీమ, మరెన్నో పథకాలు ప్రజల సంక్షేమ గురించి ఆలోచించే రైతుల పక్షపాతిగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మల్లాడి వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ శేఖర్, జడ్పిటిసి ఇంటూరి బేబీ, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ ,ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, రైతు కన్వీనర్ రామ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షు, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, నల్లబోలు చంద్రారెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ ఎంపీటీసీ జార్పుల బాలాజీ నాయక్, స్థానికులు ఎంపిటిసి, సర్పంచులు, సహకార బ్యాంకు సీఈవో మరియు సిబ్బంది,పార్టీ కార్యకర్తలు కందాళ అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి సోదరుడు నరోత్తమ రెడ్డి అకాల మరణం

## -మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు



**కల్లూరు:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెద్దనాన్న కుమారుడు నరోత్తమ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం కల్లూరు మండలంలోని వారి స్వగ్రామమైన నారాయణపురంలో అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందారు. కాగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరులు ఆయన మృతదేహాన్ని బుధవారం ఉదయం సందర్శించి నివాళ్లర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన మృతి తమ కుటుంబానికి తీరని లోటని ఈ సందర్భంగా పొంగులేటి సోదరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోదరుడు నరోత్తమ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని వారు దేవుణ్ణి ప్రార్థించారు. ఆయనతో తమకున్న జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. సహృదయం, సేవాదృక్పథం కలిగిన నరోత్తమ రెడ్డికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని దేవుణ్ణి వేడుకున్నారు. నివాళ్లర్పించిన వారిలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ మట్టా దయానంద్, జారె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ శ్రీనివాస్ వైద్యరంగంలో బెస్ట్ ఆఫీసర్

## - ప్రభుత్వాసుపత్రికి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తా
## -పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
## - డాక్టర్ శ్రీనివాస్ బదిలీ సందర్భంగా ఘనంగా వీడ్కోలు



(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ వైద్యరంగంలోనే బెస్ట్ ఆఫీసర్ అని, ఆయన ప్రతిగ్రామంలో పర్యటించిన సామాన్యులకు మెరుగైన వైద్యసేవలను అందించారని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కొనియాడారు. మండల వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ ఉన్నత చదువుల నిమిత్తం బదిలీపై వెళ్తుండగా ఆయనకు కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం శ్రీనివాస్ కు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆసుపత్రి చైర్మన్, కూసుమంచి మండల ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ కరోనా సమయంలో కూడా కూసుమంచి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలందరికి మెరుగైన వైద్యసేవలందించినట్లు తెలిసిందన్నారు.ఇలాంటి వైద్యుడు మరిన్ని విజయాలను సాధించాలని అకాంక్షించారు. ఆయన తరహాలోనే అందరు పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీనివాస్ రాకతో మొత్తం రూపురేఖలే మారిపోయాయని, బెస్ట్ ఆసుపత్రిగా కూడా గుర్తింపు లభించడం ఆయన కష్టార్జితమేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కూసుమంచి ప్రభుత్వాసుపత్రికి




వెళ్తే రోగం నయం అవుతుంది, అక్కడ మంచి డాక్టర్ ఉన్నారు అనే పదం వినిపిస్తుందని, అలాంటి డాక్టర్ వెళ్లిపోతుండటం బాధకరమేనని అన్నారు. మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూసుమంచి ఆసుపత్రికి వచ్చినప్పుడు కనీస సౌకర్యాలు కూడా ఆసుపత్రిలో లేవని, సిబ్బందితో కలిసి, మండలంలోని ప్రజాప్రతినిధులతో కలిసి ఆసుపత్రిని అభివద్ది చేసేందుకు ప్రయత్నం చేశానని అన్నారు. అలాగే నేను ఆసుపత్రికి వచ్చేటప్పుడు కేవలం పదిలోపు ఓపీ ఉండేదని, ఇప్పుడు 200కుపైగా ఓపీ వస్తుందని గుర్తు చేశారు. ప్రజలందరు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచుకున్నారని, ఈ నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందన్నారు. కాన్పులంటే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే భయపడేవారని, ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలనే విధంగా కూసుమంచి మండలాన్ని తయారు చేశామని, అందుకు సంతోషంగా ఉందన్నారు. అయితే ఈ విషయంలో మాత్రం సిబ్బందిని ఉద్యోగ రిత్య ఇబ్బందులు పెట్టి ఉంటే క్షమించాలని, నా కోసం ఏ రోజు పనిచేయలేదని, ప్రజల కోసం మాత్రమే పనిచేశానని తెలిపారు. కూసుమంచిని వీడుతున్నందుకు చాలా బాధగా ఉందని, అయినప్పటికి తప్పని పరిస్థితిల్లో వెళ్లాల్సి రావడం వల్ల వెళ్తున్నానని అన్నారు. ఇప్పటి వరకు సహాకరించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, ఎంపీపీ, జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులందరికి, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వాసుపత్రికి మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కచ్చితంగా సౌకర్యాలు కల్పిస్తానని హామినిచ్చారు. అనంతరం శ్రీనివాస్ ను ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి డిసెంబర్28 (విజయం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ 1389 అవిర్బావ దినోత్సవాన్ని బుధవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో రాజీవ్ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని కాంగ్రెస్ నేతలు పగడాల మంజుల, ధారావత్ భద్రు నాయక్, తలారి చంద్ర ప్రకాష్ ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పుట్టిన పార్టీ అని అన్నారు స్వాతంత్ర్యంల కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఎంతో త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ ను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సంసిద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియర్, గోపాల్ నాయక్, పొలగాని శ్రీనివాస్, సట్టు వీరభద్రం, ఆవుల వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, చాంద్ పాషా, నరసింహారావు, వీరభద్రం, వెంకన్న, గుగులోత్ వీరన్న, హంకీ, గడ్డ మీద రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైలు క్రిందపడి వ్యక్తి మృతి

**కారేపల్లి డిసెంబర్28 (విజయం న్యూస్):**



రైలు ఎక్కుతూ జారి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని గాంధీపురం రైల్వే స్టేషన్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఇల్లందు 11వార్డుకు చెందిన కొప్పుల నగేష్(47) సింగరేణి కాలరీస్ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నారు. కరీంనగర్ బంధువుల ఇంట్లో సంస్మరణ కార్యంకు వెళ్ళటానికి గాంధీపురం రైల్వే స్టేషన్ వచ్చాడు. అదే క్రమంలో కాకతీయ ప్యాసింజర్ కదులుతుండగా దానిని ఎక్కుతుండా కాలు జారీ పడిపోయాడు. ఈప్రమాధంలో నగేష్ రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘం సహాయ కార్యదర్శిగా ఉన్నారు. మృతదేహాన్ని టీబీజీకేఎస్ నాయకులు ఎస్.రంగనాధ్ సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

## బహిరంగసభ జయప్రదం ఆకాంక్షిస్తూ, మోటర్ సైకిల్లతో ర్యాలీ

### -పాల్గొన్న సర్పంచ్ బన్సీ లాల్



**కారేపల్లి డిసెంబర్28 (విజయం న్యూస్):**
వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బానోత్ బన్సీలాల్ ఆధ్వర్యంలో ఉసిరికాయలపల్లి, నడిమూరు, ఆల్యాతండా గ్రామాల్లో మోటర్ సైకిల్ ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ బన్సీలాల్ మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కార ఏజెండాగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు 29న ఖమ్మంలో జరగనున్నాయని వాటికి ప్రతి ఒక్క కార్మికులు కదిలి వెళ్ళాలని కోరారు. ఆసంఘటితంగా ఉన్న కార్మికుల ఐక్యతను బహిరంగ సభల ద్వారా చాటిచెప్పుదామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, మండల వెంకన్న, పోతురాజు పుల్లయ్య, అశోక్, రమేష్, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

## బాల్య వివాహాలపై చ్కైతన్యం పెరగాలి -సూపర్వైజర్ హరి ప్రసాద్



**కారేపల్లి డిసెంబర్28 (విజయం న్యూస్):**
బాల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి హరి ప్రసాద్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవిలు ఉన్నారు. బుధవారం కారేపల్లి మండలంలో వెంకటియా తండా, గిద్దవారిగూడెంలలో సర్పంచ్‌లు బానోత్ బూలీ, జర్పుల బోడెమ్మ అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీల సమావేశం జరిగింది. ఈసమావేశాల్లో వారు మాట్లాడుతూ గ్రామంలో బడి బయట పిల్లలను బాల కార్మి కులు గుర్తించి పాఠశాలకు వెళ్లేలా పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులను చ్కైతన్యం చేయాల చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే ఎదురయ్యే సమస్యలను తెలపాలన్నారు. పిల్లలు లేని దంపతులు అన్కైతిక విధానం ద్వారా దత్తత తీసుకోవద్దని అలా తీసుకొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భుక్య సోని జామ్లా, పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరి, ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, అన్నమ్మ, పాఠశాల ఉపాధ్యాయుడు మున్నా, ఆర్ఎంపీ డాక్టర్ గుగులోత్ బాబులాల్, ఆశా కార్యకర్తలు రాధా, లక్ష్మి, విద్యార్థి విభాగం నుంచి పవన్, నికిత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

## – విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గురుకులం సెక్రటరీ రోనాల్డ్ రోస్

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి(భద్రాచలం)- విజయంన్యూస్)**





తెలంగాణ రాష్ట్ర గురుకులం సెక్రటరీ రోనాల్డ్ రోస్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పో ట్రూ భద్రాచలంలోని మణుగూరు డిగ్రీ కళాశాలని సందర్శించారు. బుధవారం రాష్ట్రపతి పర్యటన ముగియగానే భద్రాచలంలోని గురుకులం డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్ర గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, ఐటిడిఏ పీవోతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్స్ సప్లై చేయాలని అలాగే కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థులకు సంబంధించిన ప్రతి వస్తువు అందజేస్తామని, కానీ విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ఒత్తిడిని తట్టుకొని పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలుపుతూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి తప్పనిసరిగా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి వారు పరీక్షలకు సిద్ధంగా ఉండేలా సంబంధిత లెక్చరర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం కళాశాలలోని కంప్యూటర్ రూమ్ మరియు ల్యాబ్ పరిశీలించి పిల్లలందరూ తప్పనిసరిగా కంప్యూటర్ ద్వారా వారికి సంబంధించిన సబ్జెక్టులను అవగాహన చేసుకోవాలని అందుకు సంబంధిత లెక్చరర్లు వారికి ప్రతిరోజు సూచించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం సెల్ ఆర్ సి ఓ డేవిడ్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటనను జయప్రదం చేసిన వారందరికి ధన్యవాదాలు: కలెక్టర్

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయంన్యూస్)**



భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. విజయవంతం చేయడంలో అందరి కృషి అంకితభావానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. హెలిప్యాడ్, దేవాలయం, ఫంక్షన్ హాల్, ఐటీసీ గెస్ట్ హౌస్ లో అద్భుతంగా పని చేసారని అభినందించారు. అవిశ్రాంతంగా, ప్రతి ఒక్కరు కృషి చేయడం వల్ల అన్ని పనులు సకాలంలో పూర్తి చేశామని చెప్పారు. భారత దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి కాబట్టి అత్యంత పటిష్టమైన బందోబస్తు, ప్రోటోకాల్ ఉండుట వల్ల చేపట్టిన ఆంక్షలకు ప్రజలు కూడా బాగా సహకరించారని చెప్పారు. ఇంతటి ప్రత్యేకత కలిగిన రాష్ట్రపతి పర్యటనలో ప్రాతినిధ్యం వహించినందుకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రాందాస్ అథావలే ఫ్లెక్సీని చించిన సంఘటన మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో మహాధర్నా



**సత్తుపల్లి డిసెంబర్28 (విజయం-న్యూస్)**

రిపబ్లికన్ పార్టీఆఫ్ ఇండియా నేషనల్ కౌన్సి ల్ మెంబర్,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కన్వీనర్ పేరం శివనాగేశ్వరావు ఆదేశాల మే రకు బుధవారం సత్తుపల్లి మండలం బుగ్గపా డు గ్రామంలో మద్దిశెట్టి సామెలు అధ్వరంలో 300 మంది మద్దతు దారులతో ధర్నా చేయ టం జరిగింది.కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి,రిపబ్లికన్ పార్టీఆఫ్ ఇండియా జాతీ య అధ్యక్షులు రాందాస్ అతావాలే పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీనీ కొంతమంది వ్యక్తులు చించివేసిన విషయమై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు కొంతమంది అనుమానితులను, ప్రశ్నించగా స్థానికంగా ఉన్న అగ్రవర్ణ కులానికి చెందిన వారికి ఫ్లెక్సీ ఉండటం ఇష్టంలేదు,అందుకే చించాము అని,సమాధానం ఇచ్చిన విషయా న్ని తీవ్రంగా ఖండిస్తూ ఫ్లెక్సీ చించమని చెప్పి న వారిపై,ఛించినవారిపై కేసు నమోదు చేయాలని,లేనిపక్షంలో వారం రోజుల్లో 2000 మందితో బుగ్గపాడులో భారీర్యాలీ నిర్వహిం చడం జరుగుతుంది అనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల గానీ శ్రీనివాసరావు,ఖమ్మం జిల్లా కార్యదర్శి గరిడేపల్లి రవి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్య క్షులు వర్శ వెంకన్న,పలు మండలాల అధ్యక్షు లు,కార్యదర్శులు,జిల్లా మహిళ కమిటీ టీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ఏన్కూర్, డిసెంబర్ 28 (విజయం న్యూస్)**

మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి జిల్లా ఇన్చార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి కోరారు. బుధవారం ఏన్కూరులో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే బిజెపి ధ్యేయమన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, నెల్లూరు కోటేశ్వరరావు, వరుకాళ్ళ వెంకటేశ్వరరావు, కృష్ణ, గుగులోతు శశికిరణ్ రమేష్, నారాయణ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

### - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి డిసెంబర్28( విజయం న్యూస్)**

నా ణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి సాధించి వచ్చని ,రైతులు పంటల సాగు చేసే క్రమంలో నాణ్యమైన విత్తనాలనే ఎంపిక చేసుకోవాలి ,దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. బుధవారం పండితాపురం గ్రామానికి చెందిన అంబడిపూడి మల్లిఖార్జున రావు అనే రైతు మిరప తోటలో క్రిష్ణవేణి,పవన్ సాయి సీడ్స్ హైబ్రిడ్ విత్తనాల వారు స్వర్ణముఖి రకంపై మిరప క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విత్తనాల ఎంపికతోనే పంట అధిక దిగుబడి పొందడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, తెగుళ్లను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. సుమారు ఎకరం 35 క్వింటాల దిగుబడి వచ్చిందని రైతు తెలిపాడు.అనంతరం రైతు మల్లిఖార్జునరావు ను కంపెనీ ప్రతినిధులు, రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎండీ శంకర్ రెడ్డి, వేమారెడ్డి, జిల్లా సెల్స్ మేనేజర్ దిరిశాల వేణు, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు బానోత్ నరసింహ నాయక్, రైతులు ధనియాకుల మాధవ్ రావు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రాంబాబు, అప్పారావు,పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమ వేడుకలు

### సంబాని చంద్రశేఖర్ పిలుపు మేరకు ఘనంగా నిర్వహించిన మండల కమిటీ



**కల్లూరు డిసెంబర్28 (విజయం న్యూస్)**

కల్లూరు పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మంటపం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ138వ వార్షిక ఆవిర్భావ దినోత్స వ కార్యక్రమ వేడుకలు,పార్టీ జెండా ఆవిష్కర ణ ఘనంగా నిర్వహించారు.నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్లని ఘనం గా సన్మానించడం జరిగింది.అనంతరం త్వర లో జరగనున్న"హాథ్ సే హాథ్ జోడో"అభియా న్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి హాజరవ్వగా! మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు పసుమర్తి మోహన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిపి గోపాలస్వామి,మాజీ ఎంపిటిసి కృష్ణా రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు చోటు,చెన్నూరు సొసైటీ డైరెక్టర్ బండి శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు తోటజనార్ధన్,ఆళ్ళ వెంకటేశ్వర రావు,దారా రంగా(కాంగ్రెస్ రంగా),రసూల్, శ్రీనివాసరెడ్డి,తేళ్లూరికృష్ణ,చుక్కా,పోతురాజు నరేంద్ర,గంటోతునాగేశ్వరరావు,కల్లేపల్లి రమే ష్,మేకల ప్రసాద్,సందీప్,సలీమ్,ఆరెంపులి జయరాజు,శ్రీనివాసరావు,సమీర్,కిన్నెరయా కోబు,గద్దల వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి నాగరా జు,నామాయేసు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని మృతికి ప్రముఖుల సంతాపం



**ఏన్కూర్, డిసెంబర్ 28 (విజయం న్యూస్)**

ఏన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని అప్పారావు మృతికి పలువురు ప్రముఖులు బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో అప్పారావు మంగళవారం రాత్రి చనిపోయారు. ఆయన మృత దేహాన్ని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా రైతుబంధు సమితి కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్, తదితరులు సందర్శించి నివాళులర్పించారు. గుత్తా వెంకటేశ్వరరావు, జీవన్ కుమార్, ఆర్ ఎం వరలక్ష్మి, మోహన్ రావు, అప్పారావు సురేష్ నాయక్, కట్ట కృష్ణార్జున రావు ,బాణాల వెంకటేశ్వర్లు, లాలు నాయక్, సత్యనారాయణ నివాళులర్పించారు.

## అనుచరులతో కాసేపు.....



**ఏన్కూర్, డిసెంబర్ 28 (విజయం న్యూస్)**

ఏన్కూర్ మండలం రేపల్లెవాడ కు బుధవారం వచ్చిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరులో అనుచరులతో కొంచెం సేపు ముచ్చటించారు. యోగక్షేమాలు, పార్టీస్థితిగతులు తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరరావు, తాళ్లూరి అప్పారావు, పూలబాల నరసింహారావు, నరేష్ జాదవ్, జాగర్లమూడి సురేష్, ఎండ్రాతి శ్రీను, కొండయ్య నాగయ్య కొనకంచి, వెంకటేశ్వర్లు, జనార్ధన్, బానోతు రామారావు, మాదినేని అశోక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన**

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి**



**కామేపల్లి డిసెంబర్ 28( విజయం న్యూస్)**

భారత దేశానికి స్వాతంత్రం ,ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన జాతీయ కాంగ్రెస్ పార్టీ 138 వ పార్టీ ఆవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో బుధవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహిఒచారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎసిసి, టిపిసిసి సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాల గురించి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోకి నేరుగా వెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ రూపొందించబోయే ప్రణాళికలను త్వరలోనే ప్రజల్లోకి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లారెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి ,సత్యనారాయణరెడ్డి,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య లాలు నాయక్,జక్కంపూడి వెంకటేశ్వర్లు,బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య,కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, ఇల్లం టదు యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు,సర్పంచ్ కిన్నెర నాగయ్య,ఇల్లందు నాయకులు ఆరెం కిరణ్,పింగి రాంప్రసాద్,జక్కి రామ్మూర్తి,దుగ్గల వెంకన్న,కోరం మహేష్,తోడేటి లింగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ,సీతారాములు,ఆలోత్ మోహన్, లావుడియా వినోద్,లాకావత్ వీరన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి సోదరుడు నరోత్తమ రెడ్డి అకాల మరణం

**-మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు**



**(కల్లూరు-విజయం న్యూస్):**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెద్దనాన్న కుమారుడు నరోత్తమ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం కల్లూరు మండలంలోని వారి స్వగ్రామమైన నారాయణపురంలో అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందారు. కాగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరులు ఆయన మృతదేహాన్ని బుధవారం ఉదయం సందర్శించి నివాళ్లర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన మృతి తమ కుటుంబానికి తీరని లోటని ఈ సందర్భంగా పొంగులేటి సోదరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోదరుడు నరోత్తమ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని వారు దేవుణ్ణి ప్రార్థించారు. ఆయనతో తమకున్న జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. సహృదయం, సేవాదృక్పథం కలిగిన నరోత్తమ రెడ్డికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని దేవుణ్ణి వేడుకున్నారు. నివాళ్లర్పించిన వారిలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ మట్టా దయానంద్, జారె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదు

**సమస్యలపై పోరాటమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం - రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య.**




**అశ్వాపురం డిసెంబర్ 28 (విజయం న్యూస్)**

జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి వేధించినా, దాడులు చేసినా సహించేది లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛకు, జర్నలిస్టుల హక్కులకు ప్రమాదం ఏర్పడుతోందని, జర్నలిస్టులు ఐక్యతతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల హక్కులను కాపాడడమే ఫెడరేషన్ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు జర్నలిస్టులు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. బుధవారం అశ్వాపురం లోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పినపాక నియోజకవర్గం ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహిచిన జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని, ఇళ్ళస్థలాలు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను పరిష్కరిస్తామని పలుమార్లు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలను గాలికొదిలేసి జర్నలిస్టులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ జిల్లా మహాసభలు పూర్తయి నూతన కమిటీలు వచ్చాయని, నియోజకవర్గాల వారీగా కూడా ఫెడరేషన్ మహాసభలు నిర్వహించి బలోపేతం చేయాలని కోరారు. తొలిత హెచ్ డబ్ల్యు పి ఎం కాలనీ గేట్ నుంచి ఎస్కే టి ఫంక్షన్ హాల్ వరకు జర్నలిస్టులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో వక్తలు యం పి పి ముత్తి నేని సుజాత, తెరాస మండల అధ్యక్షులు కోడి అమరేందర్, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, తెరాస నేతలు సూదిరెడ్డి గోపిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదె కేశవ రెడ్డి, తెలుగుదేశం నాయకులు వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతిరావు, ఎస్ కె టి గ్రూప్స్ అధినేత దోసపాటి పిచ్చే శ్వరరావు, సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు లు మాట్లాడు తూ నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్ట్ ల బాధలను ఈ సందర్భంగా వివరించారు. జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించాల్సిన అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాలు త్వరగా అందిచాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తామన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, యం పి మాలోత్ కవిత తమ ప్రతినిధులతో ప్రత్యేక సందేశం పంపించారు. జర్నలిస్ట్ ల అన్ని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి,,జిల్లా అధ్యక్షుడు సూరిబాబు తదితరులు టి డబ్ల్యూ జె ఎఫ్ చేస్తున్న పోరాటాలు, సాధించిన విజయాలు వివరించారు. అనంతరం టి డబ్ల్యూ జె ఎఫ్ పినపాక డివిజన్ అధ్యక్షులు గా వెలమ రాజేందర్, ప్రధాన కార్యదర్శి గా సూర్యం, ఉపాధ్యక్షులు గా గార్ల పాటి సుధాకర్, జాయింట్ సెక్రటరీ గా ములకలపల్లి గోపినాధ్, కోశాధికారి గా పర్సబోయిన రాదకృష్ణ కార్యవర్గ సభ్యులుగా ఏ ప్రభు కుమార్,కొడారి వెంకటేశ్వర్లు, బనతా రాజా, యం ఆర్ ఎస్ శ్రీనివాస్, సుబ్బారావు,తోకల శంకర్, తాండ్ర వెంకటరావు,కొంపల్లి నగేష్ దేవారపు శ్రీనివాస్, తాడిపత్రి శ్రీనివాస్, బట్ట బిక్షపతి, తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు వెలమ రాజేందర్ మాట్లాడు తూ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు గా జర్నలిస్ట్ ల సంక్షేమనికి పాటు పడుతానన్నారు. మహా సభలకు వచ్చిన అతిధులకు జర్నలిస్ట్ యూనియన్ ఘనమైన సన్మానం చేసి సత్కరించారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అశ్వాపురం, డిసెంబర్ 28,(విజయం న్యూస్)**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని మొండికుంట గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రని అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదే కేశవ రెడ్డి మాట్లాడుతూ 138 సంవత్సరాల చరిత్రలో అనేక పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చుకోవడంతో పాటు దేశ ప్రజల్ని కన్న తండ్రిలా కాపాడుకుంటూ కన్నతల్లిలా పెంచుకున్నదని, దేశ ప్రజల ఉన్నత కోసం అనేక సంస్కరణలు తీసుక రావడం జరిగింది. దేశంలోని ప్రజలందరికీ సరిపడా ఆహార ధాన్యాలు పండించడానికి ప్రాజెక్టులు నిర్మించడం, ఉపాధి కల్పించడం కోసం అనేక కర్మాగారాలు నిర్మించడం జరిగింది అని అన్నారు. అనేక విద్య సంస్థల ఏర్పాటు కోసం భూసంస్కరణ తీసుకొచ్చి పేదలకు భూములు పంచడం, బ్యాంకులను జాతీయకరణ చేయడం ప్రజలకు ఉపయోగపడేటటువంటి అనేక సంస్కరణ తీసుకురావడం జరిగింది. భారతదేశం ప్రపంచ దేశాల్లో సకర్వంగా నిలబడింది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి సాహసోపేత నిర్ణయాల వలన అని, అటువంటి కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు అందరూ ఐక్యంగా సమిష్టి కృషితో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బేతం రామకృష్ణ, సర్పంచ్ బట్ట సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ ,తూము వీర రాఘవులు, కొండ బత్తుల ఉపేందర్, మా నాది సైదులు, ఆటో నరసింహారావు, గుర్రం చెన్నయ్య, మల్లెం కరుణ్, బొల్లినేని సురేష్, ఎస్ కే మోసిన్, బెల్లి శ్రీశైలం, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే.. ప్రజలకు మేలు





(ఖమ్మం –విజయం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకూ మేలు జరుగుతుంది, కేంద్ర ప్రభుత్వంతో ప్రజలు విసిగి వేసారి పోయారని, కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ప్రజలు ఆదరిస్తారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబర్ 28, 1885 న బొంబాయిలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపన జరిగిందని అన్నారు.ఈ దేశ స్వాతంత్రంతో పాటు సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలిగించటానికి పోరాటం చేసి సాధించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యంగాన్ని రూపొందించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. భారతదేశంలో నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ఏ రోజు కూడా హింసను ప్రోత్సహించని ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక విధానాలు, ప్లానింగ్ కమిషన్ తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ అని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్య వివిధ భాగాలలో ఉంటూ భారతదేశ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న కార్యకర్తల మధ్య స్నేహ సుహృద్భావాలను పెంపొందించడం , జాతి మత ప్రాంతపరమైన విభేదాలను తొలగించి జాతి ఐక్యత భావాలను పెంపొందించే లక్ష్యంగా 1885 డిసెంబర్ 28 న బొంబాయి లో కాంగ్రెస్ ఏర్పాటు జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకూ కాంగ్రెస్ పార్టీ అవే లక్ష్యాలకు పరితపిస్తుందని అన్నారు. నేడు దేశంలో విబజించు పాలించు అనే రీతిలో బీజేపీ వ్యవహార శైలి ఉందని, నాటి బ్రిటిష్ పాలకులకు తీసుపోకుండ నేడు బీజేపీ దేశంలో మతాలు, ప్రాంతాల పేరుతో అల్లర్లకు ప్రేరేపిస్తుందని అన్నారు. జాతి ఐక్యత గా ఉండాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే కరోనా ఆంక్షల పేరుతో పాదయాత్ర ఆపేందుకు నాన ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. గొప్ప గొప్ప సంస్కారణలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యవజన కాంగ్రెస్ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, వనం ప్రదీప్ చక్రవర్తి(బాబు),ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మిక్కిలినేని మంజులానరేందర్, మహ్మద్ రఫేదాభేగం, పల్లెబోయిన భారతిచంద్రం, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నగర బిసి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటి అద్యక్షులు అబ్బాస్, యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, కిలారి వెంకట రమణ, బియచ్ రబ్బాని, కాళంగి కనకరాజు, అంబటి వెంకటేశ్వర్లు, భూక్యా బాలాజీ నాయక్, దాసరి పూర్ణ, రజి , యం డిగౌస్, ముజాయుద్దీన్, ఇబ్రహీం, కిలారి అనిల్, జహీర్,గడ్డం వెంకటయ్య, అబ్దుల్ ఆహాద్, రుక్కుద్దీన్, రియాజ్,అజమ్, భాస్కర్,కోట్యానాయక్,గాదర బాబు,పేరం యశ్వంత్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం అనతికాలంలోనే అభివృద్ధి చెందింది







నిర్వహించడమైనది. ఇట్టి కౌన్సిల్ సమావేశంలో 11 ఎజెండా అంశములకు సంబంధించి కార్పోరేటర్లు ఎక్స్ అఫిసియో సభ్యుల సమక్షంలో ఆమెదం తెలిపినారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందత్వం లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేంకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి నెల 18 నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమాన్ని ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్లో కార్పోరేటర్లు కోవిడ్ వ్యాక్సినేషనన్ను ఎలా ఆయితే వందశాతం చేయించగలిగారో అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకునేలా చూడాలన్నారు. నగరంలో సేకరించిన చెత్తను ఇప్పుడు కొత్తగా చేసే దానిలో భాగంగా వల్గనైజింగ్ వర్క్ స్టార్ట్ ఆయినందున అక్కడున్న వేస్ట్ అంతాకూడా సెంటిఫిక్ మెతడ్లో క్లియర్ చేసిన తరువాత ప్రాపర్ సెగ్రిగేషన్ చేయడం జరుగుతుందని, ఇంక్యూబేటర్ విషయానికొస్తే సిటీకి సరిపడా ఇంక్యూబేటర్ సమకూర్చేందుకు సరిపడా నిధులకు ప్రాతిపాదలను సమర్పించడం జరిగిందని ప్రస్తుతం ఒపెన్ గా ఏమీ వేస్ట్ జ్ వేయడం లేదన్నారు. ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం అనతి కాలంలో మంచి అభివృద్ధి చెందిందని, ప్రాధాన్యతా క్రమంలో పనులను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం, ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను తెప్పించుకొని నగరాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగిందని, కేంద్రం నుండి రావాల్సిన నిధులను తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వానిజ్య సముదాయాల నుండి, హెరీటల్స్, ఫంక్షన్ హాల్స్ నుండి చెత్తను సేకరించేందుకు ఆగష్టు నెల నుండి ప్రారంభించడం జరిగిందని, నగరంలోని ప్రధాన ప్రదేశాల్లో బల్క్ జనరేటర్శ్ను ఏర్పాటు చేసుకొని వర్కర్శ్ను ఔట్సోర్సింగ్ ద్వారా తీసుకొని గాంధీచౌక్, ఓల్డ్ బస్టాండ్ సెంటర్, జడ్పీ, మమతరోడ్, శ్రీశ్రీసర్కిల్, గట్టయ్య సెంటర్, ఎన్.టి.ఆర్ సర్కిల్లలో 58 మంది లేబర్శ్ను డ్రైవర్లు, చెత్తసేకరణ, శానిటేషన్ సిబ్బందిని ఎంగెజ్ చేసుకోవడం జరిగిందిని వారికి కంపెని చెల్లించడం జరుగుతుందని తెలిపారు.కౌన్సిల్ సమావేశంలో కార్పోరేటర్లు, పాలేరు శాసనసభ్యులు కందాలఉపేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ అసిస్టెంట్కమీషనర్ కె. మల్లీశ్వరి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెప్పింది చేయ్..ఇబ్బంది ఉంటే సెలవు పెట్టి పో....

- నేలకొండపల్లి ఎక్సైజ్ సిఐ పై పాలేరు ఎమ్మెల్యే ఆగ్రహం
-బెల్ట్ షాపులపై దాడుల నేపథ్యంలో కందాల వార్నింగ్
- తీసుకొచ్చిన మద్యం తిరిగిచ్చేయాలంటూ హుఖుం



(నేలకొండపల్లి-విజయం న్యూస్)

ప్రజలిచ్చిన ఫిర్యాదులతో ప్రభుత్వ ఉద్యోగులు తమ విధ్వత్ ధర్మాన్ని నిర్వర్తించినా పాలకుల ఆగ్రహావేశాలు గురికావాల్సి వస్తుంది... తాజాగా బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ అధికారులు స్పందించి, నిర్వహించిన దాడులు ఏకంగా ఎమ్మెల్యే కోపాగ్ని తెప్పించినంత పని చేశాయి... ఒక్కో క్వార్టర్ పై గ్రామాలలోని బెల్ట్ షాపుల వద్ద ప్రజల నుండి రూ.20 నుండి రూ.30 అదనంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తుండటం, ఇటీవలే ఏమ్మార్పీ పై ఎక్కడా కూడా అదనంగా వైన్ షాపులు వసూలు చేయకూడదని, అలా ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలకు ఉపక్రమిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదేశాలతో వైన్ షాపులలో మద్యం ధరలు కట్టడి చేశారు... అయినా గ్రామాలలో ఎక్కడా కూడా ఈ ధరలు సామాన్యునికి అందుబాటులోకి రావట్లేదు... దీంతో గత నెల రోజులుగా ఆ శాఖ అధికారులు గ్రామాలలోని బెల్ట్ షాపుల నిర్వాహకులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ధరలు కట్టడి చేసేందుకు పూనుకున్నారు... అయినా కొన్ని చోట్ల ప్రజల జేబులు పడుతున్న చిల్లులు ఆగకపోవటంతో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై ఎట్టకేలకు ఎక్సైజ్ శాఖ దాడులకు దిగారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా, అప్పలనరసింహాపురం లో ఎక్సైజ్ ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై పెద్ద ఎత్తున దాడులు చేశారు. మొత్తం నలుగురు బెల్టుషాపు నిర్వహకుల ఇళ్లలో మద్యం స్వాధీనం చేసుకుని నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు...

దీంతో సదరు బెల్టుషాపుల నిర్వాహకులు ఎక్సైజ్ ఎస్సైను సంప్రదించగా నిబంధనల మేరకే తనిఖీలు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నందునే దాడులు చేసినట్లు తెలిపారు... ఎస్సై శంకర్ వివరణతో సంతృప్తి చెందని సదరు బెల్ట్ షాపు నిర్వాహకులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి వచ్చిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపెందర్ రెడ్డి దృష్టికి స్థానిక నాయకత్వం ద్వారా తీసుకెళ్లారు... ఒక్కసారిగా ఆగ్రహించిన ఎమ్మెల్యే కందాల నేలకొండపల్లి ఎక్సైజ్ సిఐ విజయేందర్ కు ఫోన్ చేశారు... బెల్ట్ షాపు ల నిర్వాహకులకు కౌన్సిలింగ్ చేయకుండా ఎలా దాడులు చేస్తారని ప్రశ్నించారు... దాడుల విషయమై సిఐ వివరించే ప్రయత్నం చేస్తుండగానే చెప్పింది చేయమంటూ, ఇబ్బంది ఉంటే సెలవు పెట్టి పొమ్మంటూ ఆగ్రహించారు... తెచ్చిన సరుకు వెంటనే తిరిగిచ్చేయాలంటూ హుఖుం వేశారు... దీంతో అక్కడున్న అధికారులు కూడా నిశ్చేష్ఠులయారు...

తరువాత ఈ విషయమై అధికారులను ఆరా తీయగా గతంలో అనేక సార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోనందు వలనే దాడులు చేయాల్సి వచ్చిందని, మొదటి తప్పు క్రింద సరుకు తిరిగి ఇచ్చేస్తున్నామని తెలిపారు... కొసమెరుపు ఏమిటంటే ఎవరైతే ఎమ్మెల్యే కందాల దృష్టి కి దాడుల విషయమై తీసుకువచ్చిన వ్యక్తి తన గ్రామంలో ఏకంగా ఓ అనధికార వైన్ షాపు నిర్వహిస్తూండటం, ఏమ్మార్పీ పై 5 రూపాయలు అదనంగా తీసుకుని పక్కనున్న గ్రామాల బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తున్నాడని తెలియవచ్చింది... అయినా ఎమ్మెల్యే ను తప్పుదోవ పట్టించారంటూ, అధికారులను అకారణంగా తిట్టించారంటూ అవాక్కయ్యారు అక్కడున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు....